# శేషేంద్ర వెలుగునీడల్లో...

## నాన్నతో నా అనుభవాలు

---


గుంటూరు వనమాలి



ఎమెస్కో

**Seshendra Velugu Needallo**
**– Gunturu Vanamali**

**శేషేంద్ర వెలుగు నీడల్లో**

**– గుంటూరు వనమాలి**

సంపాదకులు : **డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**


ముద్రణ : **ఆగస్టు, 2021**

మూల్యం : **100/–**

ISBN: 978-93-91517-01-4

టైటిల్ డిజైన్: **జి. పురుషోత్త్ కుమార్**

ప్రింటర్స్ : **రైతునేస్తం ప్రెస్,** హైదరాబాదు.

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్ ప్రై.లి.**
1–2–7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ,
హైదరాబాద్ –500 029, తెలంగాణ.
e–mail : emescobooks@yahoo.com
www.emescobooks.com

బ్రాంచ్ ఆఫీసు
**ఎమెస్కో బుక్స్ ప్రై.లి.**
33–22–2, చంద్రం బిల్డింగ్స్
సి.ఆర్. రోడ్, చుట్టుగుంట
విజయవాడ–520 004, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 0866–2436643
e–mail : emescovja@gmail.com
sahithi.vja@gmail.com

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| | అంకితం | 03 |
| | కృతజ్ఞతలు | 05 |
| | నాందీ వందనం | 06 |
| 1. | ఒంగోలులో బొంగరాల ఆట – నక్షత్రాల కింద పండిత గోష్ఠి | 07 |
| 2. | బొబ్బిలిలో పేదపిల్లలు – జమీందారులు | 16 |
| 3. | చిత్తూరులో చైనావాడి దురాక్రమణ – నాన్న స్పందన | 24 |
| 4. | కడపలో తెగిన గాలిపటాలు – రామాయణ రహస్యాలు | 40 |
| 5. | తోటపల్లి గూడూరులో ప్రహ్లాదుడు | 73 |
| 6. | హైదరాబాదులో భువనవిజయం | 100 |
| 7. | ఎమర్జెన్సీ కల్లోలంలో కవిసేన | 129 |
| 8. | నాలో నాన్న | 146 |
| | చివరి మాట | 154 |

# 1. ఒంగోలులో బొంగరాల ఆట - నక్షత్రాల కింద పండిత గోష్ఠి

నాకు ఆరోజుల్లో ఐదేళ్లు ఉంటాయేమో. అప్పుడు నాన్న ఒంగోలులో పనిచేసేవాడు. ఒక రోజు నాకు ఆడుకోడానికి బొంగరం కావాలని పట్టుపట్టాను. మా అమ్మ నా వ్యథతట్టుకోలేక నాకొక బొంగరం కొనిపెట్టమని మా ఇంట్లో పనిచేసే వెంకయ్యకు చెప్పింది. షాపుల్లో ఉండే బొంగరాలు ఎందుకూ పనికిరావని వెంకయ్య నన్ను ఒక వడ్రంగి కార్ఖానాకు తీసుకెళ్ళి నాకోసం ప్రత్యేకంగా ఒక గట్టి చెక్క మొద్దును పసందుచేసి ఒక బొంగరాన్ని తయారుచెయ్యించాడు. ఆ వడ్రంగి నా ఆట వస్తువును తయారు చేసి దానికి రంగులేసి నగిషీలు పెడుతూఉంటే నా సంబరం వర్ణనాతీతం అయిపోయింది. ఆఘమేఘాలమీద తేలిపోతూ ఇంటికొచ్చి ఇక వేరే వ్యాపకం ఏదీ లేకుండా దాంతో ఆడుకోవడం మొదలుపెట్టాను. సాయంత్రం చీకటి పడ్డాక ఎప్పుడో నాన్న తన స్నేహితులతో కలసి – జర్నలిస్టులు, కవులు, పండితులు, కిరాణదుకాణం యజమాలనులు, మైకావ్యాపారస్థులు ఒకరని కాదు, ఆయన మిత్రవర్గానికి చెందని వాళ్లంటూ ఉండేవారు కాదు – ఇంటికి వచ్చాడు. అంతా ముందుగదిలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. అటువంటి సందర్భాల్లో మా అమ్మ ఫలహారాలు కాఫీలు చేసి వాళ్ళకు పంపేది. భోజనం సమయం అయితే వాళ్ళకు అన్నం కూడా చేసి పెట్టేది.

ఇక ఆటలు మానేసి పాఠాలు చదువుకో అని నాకు ఎవరూ ఎప్పుడూ చెప్పలేదు. నాన్న బాల్యంలో మాకు అంత స్వేచ్ఛ ఇచ్చాడు – బడి చదువులంటే మా నాన్న కు చాలా నిర్లక్ష్యత ఉండేది. నేను అలాగే నిశ్చింతగా వంటగదిలో ఆడుకొంటున్నాను.

హఠాత్తుగా నాన్న పండితులతో సంభాషణ వదిలిపెట్టి వచ్చి వంటగది ద్వారంలో నిలబడ్డాడు. నా చేతిలో ఎర్రగా మెరిసిపోతున్న బొంగరాన్ని యావగా చూస్తూ, "అరే! కొత్తదా? భలేగా ఉందే! నాకోసారివ్వు!" అంటూ నా చేతిలోంచి బొంగరాన్ని తీసుకొని, దానికి కుడిచేత్తో బిగువుగా జాలీ చుట్టి ఆకాశానికి ఎత్తి తన బలాన్నంతా వినియోగిస్తూ నేల మీదికి కొట్టాడు. అది రెండు ముక్కలుగా విరిగిపోతుందని నాకు భయంవేసింది.